# రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

## డిప్యూటీ డిఎంహెచ్వో హర్షవర్ధన్

*సూర్యాపేట, డిసెంబర్ 09, ప్రభాతవార్త:*



ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతలు కావాలని డిప్యూటీ డిఎంహెచ్వో హర్షవర్ధన్ అన్నారు. శుక్రవారం హెచ్డిఎఫ్సి బ్యాంకులో బ్యాంకు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతు నిత్యం వేలాది మంది రోడ్డు ప్రమాదాల్లో గాయాలు అవుతు రక్తం అందక మరణిస్తున్నారని అటువంటి వారికి ఈ రక్తదాన శిబిరం ఎంతో గానో ఉపయోగ పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒక్కసారైనా రక్తదానం ఇవ్వచ్చని తెలిపారు. సమాజసేవ కార్యక్రమంలో హెచ్డిఎఫ్సి బ్యాంక్ సేవలు మరువలేనివి అన్నారు. 2007 నుండి 2019 వరకు దేశవ్యాప్తంగా హెచ్డిఎఫ్సి బ్యాంక్ ద్వారా నాలుగు లక్షల 23 వేల ఐదువందల అరవై యూనిట్స్ రక్తం సేకరించి అందజేయటం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ సునీల్ కుమార్ ,బ్రాంచ్ మేనేజర్ వేమిశెట్టి ప్రవీణ్, ఆపరేషన్ మేనేజర్ హరీష్ డిప్యూటీ మేనేజర్ తేజ, నాగార్జున రెడ్డి,లోన్ మేళా సేల్స్ మేనేజర్ లింగయ్య, అగ్రికల్చర్ ఆర్ఎం సతీష్, లింగారావు, మధు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల విద్యాధికారి

*చిట్యాల రూరల్, డిసెంబర్ 09, ప్రభాతవార్త :*

చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి ఆదేశాల మేరకు శుక్రవారం మండల విద్యాధికారి కూకుట్ల నర్సింహా ఆకస్మికంగా తనిఖీ చేశారు. గత కొద్దిరోజులుగా మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా అందజేసే బియ్యం పురుగుపట్టి ఉంటున్నాయని, వీటిని తిన్న విద్యార్థులు అస్వస్థకు గురవుతున్నారని, అన్ని విషయాలకు బోధకులు లేకపోవడంతో విద్యార్థులకు సరైన విద్య అందడం లేదని, మరో నాలుగు నెలల్లో పదోతరగతి వార్షిక పరీక్షలు ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆ గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ ఆవుల రమేష్ ఇటీవల విద్యాశాఖ మంత్రికి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో డీఈఓ పాఠశాలలోని మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం అమలు తీరును, పదో తరగతి విద్యార్థుల విద్యా నైపుణ్యాలను తెలుసుకొని నివేదిక పంపించాలని ఎంఈవోను ఆదేశించారు. ఈ మేరకు ఆయన పాఠశాలను సందర్శించి విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రికార్డులను, మధ్యాహ్న భోజన ఆహార పదార్థాలను, బియ్యాన్ని పరిశీలించారు.





డిఎంవోతో మాట్లాడి ప్రస్తుతం నిల్వ ఉన్న బియ్యాన్ని తిరిగి పంపించి, కొత్త బియ్యాన్ని తెప్పించుకొని విద్యార్థులకు మెనూ ప్రకారం రుచి కరమైన భోజనం అందేలా చూడాలని హెచ్ఎం బాలయ్యకు సూచించారు. అనంతరం తరగతి గదిలోని విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి ప్రగతిని పరీక్షించారు. బోధకులు పాఠ్యాంశాలను బోధిస్తున్న విధానం, మధ్యాహ్న భోజనం అమలు, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. విద్యా ర్థులు వార్షిక పరీక్షలకు శ్రద్ధగా సన్నద్ధం కావాలని, విధిగా పాఠశాలకు హాజరై 10 జీపీఏ సాధించడమే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. ప్రశ్నలు, జవాబులు మాత్రమే కాకుండా పాఠంలోని సారాంశాన్ని చదివి అర్థం చేసుకోవాలని, విషయ పరిజ్ఞానం ఉంటే పరీక్షల్లో ప్రశ్నలు ఎలా వచ్చినా రాయ గలుగుతారని వారిలో ఆత్మ విశ్వాసాన్ని నిం పారు. విద్యా ర్థులు తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడా లని, చదువులో వెనుకబడిన విద్యా ర్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలని, ఈ విద్యా సంవత్సరం పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని హెచ్ఎం, ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు బాలయ్య, సీఆర్పీ జాన్ కిషోర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం

*రాజాపేట, డిసెంబర్ 09, ప్రభాతవార్త:*



రాజాపేట మండలం బొందుగుల గ్రామ సమీపంలో నూతనంగా, అద్భుతంగా నిర్మించిన బ్రమరాంబ మల్లికార్జున గార్డెన్స్ (బొందుగుల ఫంక్షన్ హాల్) ప్రారంభోత్సవం సందర్భంగా శుక్రవారం యజమాని బెలిదే వెంకటేశ్వర్లు మమత దంపతులు భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదిక పైన స్వామి అమ్మవార్ల కళ్యాణం సాంప్రదాయ బద్ధంగా జరగగా మండలంలోని ప్రజలు పెద్దలు, అధికారులు, ప్రతినిధులు, పాల్గొన్నారు. తన సొంత గ్రామమైన బొందుగుల సమీపంలో ప్రజలకు సేవలో భాగంగా ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టినట్లు బెలిదే వెంకటేశ్వర్లు తెలిపారు. మరో రెండు దశాబ్దాలను దృష్టిలో పెట్టుకొని ఫంక్షన్ హాల్ నిర్మాణము చేపట్టినట్లు, అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

# సోనియా గాంధీ... తెలంగాణ ప్రజల దేవత

*చిట్యాల రూరల్, డిసెంబర్ 09 ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రజల దేవత , తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత ఏఐసీసీ అధినేత్రి సోనియా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కేకును ఆయన కట్ చేసి ప్రజలకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించి సోనియాగాంధీ తెలంగాణ తల్లిగా మారిందని చెప్పారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు ఆమె రాజకీయ ప్రయోజనాలు, ఇబ్బందులు, నష్టాలను ఆలోచించకుండా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారమే



ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. దీంతో తెలంగాణ ప్రజల 60 ఏళ్ల స్వప్నాన్ని ఆమె సాకారం చేసిందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు దుబ్బ కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు బండ కిష్టయ్య, గ్రామశాఖ ఉపాధ్యక్షుడు బస్సు మధుసూదన్, మత్స్య సంఘం అధ్యక్షులు అన్నెబోయిన రమేష్ నాయకులు మారగోని అంజయ్య, బండ లింగస్వామి, అన్నెబోయిన కృష్ణ, చెరుకు రామలింగం, రెడపాక యాదయ్య, దింతం ˇబోయిన శేఖర్, బండ భిక్షం, చెరుకుపల్లి బాబు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నమ్ముల అనిల్, మిద్దెల మధు, నమ్ముల కిరణ్, జవాజి మహేష్, జిల్లా వెంకటేష్, సాయినరేష్, ప్రణయ్, శివ, గాలిబ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఆరోగ్య శిబిరాలను సద్వినియోగించుకోవాలి

*చిట్యాల, డిసెంబర్ 09, ప్రభాతవార్త:*

పేదల ఆరోగ్యానికి అండగా ఉండేందుకు నిర్వహించే ఉచిత ఆరోగ్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని సీపీఐఎం మాజీ సభ్యులు డా.మర్రి వామనరెడ్డి, నిర్వాహకులు ముప్పా నర్సింహారెడ్డి పేర్కొన్నారు. చిట్యాల పట్టణ కేంద్రానికి చెందిన ముప్పా మల్లారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు ముప్పా నర్సింహారెడ్డి సౌజన్యంతో ముప్పా మల్లారెడ్డి కళ్యాణ మండపంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఆయుర్వేద ఉచిత ఆరోగ్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ శిబిరంలో వైద్యులు డా. గోపీనాథ్ ఆధ్వర్యంలో వైద్యుల బృందం వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. దీర్ఘకాలిక రోగాల నుండి అవగాహన, శాశ్వత విముక్తి కోసం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామని, రోగాల నివారణకు ఇలాంటి ఉచిత ఆరోగ్య శిబిరాలలో సేవలు అందుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఎం.ఎన్ రెడ్డి, రంగారెడ్డి, వెంకటయ్య, రాజయ్య, సురేష్ కుమార్, మోహన్ దాస్, గోపీనాథరాజు, శ్రీనివాసులు, రాఘవేంద్రరెడ్డి, జయకృష్ణ, మమత తదితరులు పాల్గొన్నారు.



# కమలమ్మ మృతికి చెరుపల్లి నివాళి

*చిట్యాల, డిసెంబర్ 09, ప్రభాతవార్త :*



చిట్యాల పురపాలికకు చెందిన కొంగరి దత్తాత్రి సతీమణి కొంగరి కమలమ్మ (80) అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు శుక్రవారం మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాసులు, సిపిఎం మండల రూరల్ కార్యదర్శి అరూరి శ్రీను, కడగంచి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ నియామకం

*దేవరకొండ, డిసెంబర్ 09, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శిగా నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం కొమ్మేపల్లి గ్రామానికి చెందిన చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ నియమితులయ్యారు, శ్రీనివాస్ గౌడ్కు బిసి విద్యార్థి ,యువజన పోరు యాత్రలో భాగంగా మంగళ వారం దేవరకొండ పట్టణంలో పిపిఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశంలో సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేసినట్లు శుక్రవారం తెలియజేశారు. తనను నియమించిన జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ కు, సహకరించిన బీసీ నాయకులకు శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీల ఐక్యతకు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

## ఎస్ఎఫ్ఐ 17వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలి

హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 09:
ఈనెల 13వ తేదీ నుంచి 16వ తేదీ వరకు హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించే ఎస్ఎఫ్ఐ 17వ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు



అకారపు నరేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం హాలియాలో వందలాది మంది విద్యార్థులతో స్టూడెంట్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నిరంతరం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈమహాసభకు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రాష్ట్రాల విద్యార్థి ప్రతినిధులు హాజరవుతారన్నారు. భవిష్యత్‌లో దేశంలో వచ్చేటటువంటి విద్యారంగ సమస్యలు, విద్యారంగ స్థితిగతులు మార్చే దాని కోసం ఈమహాసభలో కార్యాచరణ తీసుకోబోతున్నట్లు యావత్ విద్యార్థి లోకం విద్యావేత్తలు, మేధావులు అందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగదీష్, కోరే రమేష్, సాయి, చందు, సురేష్, నాని, పవన్, అశోక్, శివ, లక్ష్మణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం, డిసెంబర్ 9 ప్రభాతవార్త
పిఎంకిసాన్‌లో లబ్ధిపొందే రైతులు తప్పని సరిగా ఈకెవైసి చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారిణి గుర్రం సరిత కోరారు. శుక్రవారం స్థానికంగా మాట్లాడుతూ 1 ఫిబ్రవరి 2019 కంటే ముందు పట్టాదారుపాస్ పుస్తకాలు పొందిన రైతులు తమ సమీపంలోని సిఎస్‌సి, మీసేవా కేంద్రాలో ఆధార్ లింక్ చేసిన ఫోన్ నెంబర్‌తో తమ వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు. మండలంలోని 4 వ్యవసాయ క్లస్టర్‌లోని రైతులు ఇప్పటి వరకు సుమారు 65శాతం మంది మాత్రమే ఈకెవైసి చేయించుకున్నారని, మిగిలిన వారు 13వ విడత లబ్ధిపొందేందుకు తప్పని సరిగా ఈకెవైసి చేయించుకోవాలన్నారు. ఆమె వెంట ఏఇఓలు నాగరాజు, క్రాంతి, స్వాతిలున్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 9 ప్రభాతవార్త
యుపిఎ చైర్‌పర్సన్, కాంగ్రెస్‌మాజీ అధ్యక్షురాలు సోయాగాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో డిసిసి ప్రధానకార్యదర్శి చిలుకూరి బాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్ముడబోయిన అర్జున్, పొదిల శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అవిర్భావానికి కృషి చేసిన సోనియాగాంధీ తెలంగాణ ప్రజలకు ఆరాధ్యదైవమన్నారు. ఆమె కోరిక నెరవేరాలంటే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, గంధం రామకృష్ణ, క్రికెటర్ జాని, లావూరి రవినాయక్, రుణాల్‌రెడ్డి, నాయకులు చల్లా వెంకన్నయాదవ్, మోయిజ్, ఉబ్బపల్లి కాశయ్య, అబ్దుల్లా, ఫరేజ్‌ఖాన్, కోడిరెక్క



## కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొద్దాం...

### సోనియమ్మ రుణం తీర్చుకుందాం..

త్రిపురారం, డిసెంబర్ 9 ప్రభాతవార్త
తెలంగాణ ప్రజల ఆకాంక్షను గమనించి ప్రతిపక్షాలు సహకరించనప్పటికి 2014లో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నాయకత్వం వహించే యుపిఎ చైర్‌పర్సన్ సోనియాగాంధీ



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రఅవిర్భావానికి కృషి చేశారని..ఆమె రుణం తీర్చుకునేందుకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి కార్యకర్త కంకణబద్దులై పనిచేయాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. సోనియాగాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా శుక్రవారం మండల పార్టీ అధ్యక్షుడు ముడిమాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన కేక్‌కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనుముల పాండమ్మ, జడ్‌పిటిసి ధనావత్ భారతి, వైస్ఎంపిపి మట్టయ్య, ఎంపిటిసి గట్టు యాదగిరి, నాయకులు భాస్కర్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, పద్మ, పిబి శ్రీనివాస్, చిలుముల శ్రీనివాస్, బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

నల్లగొండ టౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త
కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందని డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ బొంత వెంకటయ్య అన్నారు.



శుక్రవారం ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు, వైస్ ఎంపిపి జిల్లపల్లి పమేష్‌లు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో మంది ఆత్మబలిదానాలు చేసుకున్నారని అన్నారు. దీంతో సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని తెలిపారు. తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేర్చిన దేవత సోనియా గాంధీ అన్నారు. రాష్ట్రం ఏర్పాటు చేసినప్పటికీ సిఎం కెసిఆర్, కెటిఆర్, టిఆర్ఎస్ నేతలు సోనియా గాంధీపై విమర్శలు చేయడం శోచనీయమన్నారు. సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం వలనే కెసిఆర్ తెలంగాణ రాష్ట్రానికి సిఎం అయ్యారన్నారు. పార్టీ కోసం పదవులను త్యాగం చేసిన చరిత్ర సోనియాగాంధీ కుటుంబానిదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాశం నరేష్‌రెడ్డి, అల్లి సుభాష్ యాదవ్, పనస శంకర్‌గౌడ్, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, జాన్‌రెడ్డి, దిలీప్, చర్లపల్లి గౌతమ్, నాంపల్లి నరసింహరాజు, నరసింహ, జోగు వెంకన్న, సైదులు, శివ, అజయ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ కళాశాలల జూడో పోటీలో ఎన్‌జి కళాశాల విద్యార్థుల ప్రతిభ

నల్లగొండ టౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త
స్థానిక మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అంతర్ కళాశాలలో జూడో పోటీలలో నాగార్జున ప్రభుత కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి పతకాలు సాధించినటు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్‌శ్యామ్ తెలిపారు. ఎస్‌కె అనీస్ గోల్డ్ మెడల్, ఎండి జాకీర్ సిల్వర్ మెడల్, జయంతి బ్రోంజ్ మెడల్స్ సాధించినట్లు తలెపారు. అదే విధంగా గోల్డ్ మెడల్ సాధించిన అనీస్ జాతీయ అంతర్ విశ్వవిద్యాలయాల జూడో పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ కడారి మల్లేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

నల్లగొండ టౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త
టిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రాంగణంలో బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్‌వి రాష్ట్ర కార్యదర్శి కట్టా శ్రీను, జిల్లా కోఆర్డినేటర్ కొమ్మనబోయిన సైదులు యాదవ్‌లు మాట్లాడుతూ డిసెంబర్ 9, 2009న నాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజల 60 ఏళ్లను కలను సాకారం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించడం, మళ్లీ అదే రోజున ఎన్‌డిఏ కేంద్ర ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ జాతీయ పార్టీగా ప్రకటించడం శుభపరిణామమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో ఉద్యమం చేయడం, ఏర్పడిన రాష్ట్రంలో సబ్బండ వర్గాల సంక్షేమ ధ్యేయంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పరిపాలనను అందించడం చాలా మంచి విషయమన్నారు. బంగారు తెలంగాణ పునఃనిర్మాణంలో భాగంగా అభివృద్ధి ఫలాలు తెలంగాణ ప్రజలకు అందించడం కోసం కెసిఆర్ నాయకత్వంలో జాతీయ రాజకీయాల్లో బాట వేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్‌వి రాష్ట్ర కార్యదర్శి చల్లా కోటేష్, మైనం యుగంధర్, సుంకరబోయిన సత్యనారాయణ, అర్జున్, రాజేందర్, నవీన్, సాయి, శ్రీధర్, ఆదిత్య, సాయిరాం, రాజేష్, నరేష్, శివకుమార్, అనిల్, రాము, జానీ తదితరులు పాల్గొన్నారు.

## 13న జాతీయ సమైక్యతా శిబిరం ఎంపికలు

నల్లగొండ టౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త
ఈ నెల 13న జాతీయ సమైక్యతా శిబిరానికి 2022కు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఎంపిక ఎంపిక చేయనున్నట్లు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి పసుపులా తెలిపారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల నైపుణ్యాలను పెంచే దిశగా భారత ప్రభుత్వ క్రీడలు, యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో కర్నాటక రాష్ట్రంలో ఈ నెల 29 నుండి జనవరి 4 వరకు ఆది చుంచనగిరి యూనివర్సిటీలో నిర్వహించే జాతీయ సమైక్యతా శిబిరానికి 2022-23కు ఎన్ఎస్ఎస్ వాలంటర్ల ఎంపికకు సంబంధించి నల్లగొండలోని ఎంజియు పరిధిలోని ఎన్ఎస్ఎస్ యూనిట్‌ల నుండి వాలంటీర్ల ఎంపిక జరుగుతుందని

## ఘనంగా ఎంపిపి జన్మదిన వేడుకలు

నాంపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త
మండల కేంద్రంలో శుక్రవారం ఎంపిపి ఏడుదొడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో



ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులు, ఆసుపత్రి సిబ్బందికి పండ్లు పంపిణీ చేశారు. అదే విధంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఏడుదొడ్ల ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు మునగాల సుధాకర్‌రెడ్డి, బల్లూరి విష్ణువర్ధన్, కోరె హేమలత యాదయ్య, సపావత్ సర్దార్, రాపోతు దేవేంద్ర సత్యనారాయణ, రమావత్ సుగుణ శంకర్‌నాయక్, సింగిల్‌విండో డైరెక్టర్లు తొరియా నాయక్, బెల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ శిక్షణా తరగతులు జయప్రదం చేయండి

రామన్నపేట, డిసెంబరు9 ప్రభాతవార్త
మండలంలోని అమ్మెతవనంలో ఈ నెల 13,14 తేదీల్లో జరిగే సి.పి.యం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణాతరగతులను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జెల్లెల పెంటయ్యలు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పార్టీ మండల కార్యాలయంలో రాజకీయశిక్షణా తరగతులకు సంబంధించిన కరపత్రాన్ని వారు ఆవిష్కరించి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నెలకొన్న ప్రజాసమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు రూపకల్పన చేసేందుకు సి.పి.యం నాయకత్వాన్ని సైద్దాంతిక చైతన్యం పెంపొందించేందకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి వెంకటేశం, కందుల హనుమంతు, పిట్టల శ్రీనివాస్, పల్లె సత్యం, జలేంధర్‌లు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని వలిగొండ రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో దేవాలయ సన్నిదానంలో నిత్య అన్నదాన



కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 28వ రోజు డా॥స్వేతా ప్రియాంక-సుదీర్‌బాబుల దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు తోర్పునూరి నర్సింహా, చెవ్వగోని మహేష్, చెరుకు అశోక్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, సుంకరి జంగయ్య, జోర్న నాగేష్, దేశగోని రాజు, ఐతగోని శ్రీను, అల్లి కృష్ణ, మారగోని గణేష్, పబ్బు శ్రీకాంత్, వంగూరి శ్రీను, కట్కూరి సాయి కిరణ్, సిలివేరు రాజు, చెరుకు రాకేష్, బెల్లి కృష్ణ, మార్గం శేఖర్, నాగరాజు, అనిల్, మీసాల శ్రీకాంత్, బొల్లు ప్రవీణ్ తదితరులున్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన తంగడపల్లి వాసి రాఘవేంద్ర

*చౌటుప్పల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లికి చెందిన సామకూర రాఘవేంద్ర ఆలిండియా నీట్‌లో 197094వ ర్యాంకు సాధించి ఎంబిబిఎస్



సీటు సాధించడం పట్ల తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాఘవేంద్రను, వారి తల్లిదండ్రులు సామకూర రాజయ్య-లింగమ్మలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చదువుతోనే బలహీన వర్గాల్లో ఆత్మగౌరవంను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య, జిల్లా అధ్యక్షులు బాతరాజు దశరథ, బాతరాజు యాదగిరి, కానుగు బాలరాజు, చామకూర యాదయ్య, రాచకొండ రమేష్, మలిగె నర్సింహా, మలిగె బాలక్రిష్ణ, కానుగు శివకుమార్, గరిశె నర్సింహా, కేతరాజు అచ్చయ్య, కేతరాజు శేఖర్, నరసింహా, శంకర్, రావుల స్వామి, లింగస్వామి, ముత్యాలు, అంజయ్య తదితరులున్నారు.

## గుజరాత్‌లో బిజెపి గెలుపు పట్ల హర్షం

*చౌటుప్పల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త*

గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి వరుసగా 7 సార్లు ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసి బస్టాండ్ ముందు జాతీయ రహదారిపై శుక్రవారం బాణా సంచాలు కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామనగోని శంకర్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, దూడల భిక్షం, ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, బత్తుల జంగయ్య, దాసోజు భిక్షమాచారి, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, ఊడుగు యాదయ్య, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ఎల్లంకి పాండు, కాసుల వెంకటేశం, బత్తుల జనార్ధన్, పాండు, లక్ష్మణ్, శేఖర్‌రెడ్డి, పోలోజు శ్రీనివాస్, భాస్కర్, దుర్గయ్య, శంకర్, సురేష్, గోపాల్, సాయి తదితరులున్నారు.



## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

*చౌటుప్పల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త*

ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను చౌటుప్పల్‌లోని రాజీవ్ స్మారక భవన్‌లో శుక్రవారం ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ నాడు సహసోపేతమైన నిర్ణయం తీసుకుని తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఆమె తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసిన కృషిని మరువవద్దన్నారు. బాలికల గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు సమకూర్చిన నోటు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఎం.ఎ.ఖయ్యూమ్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహా, బీమిడి ప్రమోద్‌కుమార్, ఊదరి శ్యామ్‌సుందర్, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## హరితహారం నర్సరీ ప్రారంభం

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామంలో



మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన హరితహారం నర్సరీని శుక్రవారం సర్పంచు సుర్వి యాదయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక సహాయకులు సైదులు, మల్లేశం, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశం, వన సేవ కారోబార్ తదితరులున్నారు.

## ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త*

ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏఐసిసి సభ్యురాలు పాల్వాయి శ్రవంతిరెడ్డి ఆద్వర్యంలో మల్కాపురంలోని మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నారాయణపురంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. పెద్దకొండూరులోని వృద్ధాశ్రమంలో అనాధలకు దుప్పట్లను పంపిణీ చేశారు. వేడుకల్లో టి.పిసిసి అధికార ప్రతినిధి దోడ శ్రీనివాస్‌రెడ్డి, మందుగుల బాలక్రిష్ణ, ఏపూరి సతీష్, కరంటోతు ప్రజ్ఞా, బడేసాబ్, రమణారెడ్డి, నరసింహా, శంకర్‌రెడ్డి, జక్కిడి చంద్రారెడ్డి, లింగస్వామి, అందె నరేష్, యాదయ్య, మైలారం రాములు, చెక్క కిరణ్, విఘ్నేష్, నరసింహా, కృష్ణ, ముస్తాఫాతో పాటు తిరుపతి రవీంరద్, బోయ రామచంద్రం, ముప్పిడి సైదులుగౌడ్, పల్సం సత్యం, లందగిరి బీమయ్య, నల్ల నరేందర్‌రెడ్డి, ఊదరి నర్సింహా, శామకూర రాజయ్య, ఆవుల ఏసు, జానీబాబు, లింగస్వామి, గౌతమ్, రమేస్, శ్యామ్, దాన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి తదితరులున్నారు.



## వైజ్ఞానిక ప్రదర్శనలో సత్తా చాటిన నారాయణపురం విద్యార్థినీలు

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలో మండల కేంద్రంలోని మోడల్ స్కూల్



విద్యార్థులు పాల్గొని సత్తాను చాటారు. ఆటోమెటిక్ మైవే సిస్టమ్ విభాగంలో ఎండి.సీమ, రితిక ప్రదర్శించిన ప్రాజెక్టుకు జిల్లా స్థాయిలో రెండో బహుమతి, స్పోర్ట్స్ ఎలివేషన్ సిస్టమ్ విభాగంలో మనిష, కళ్యాణీలకు జిల్లా స్థాయిలో రెండో బహుమతి, హైడ్రాలిక్ లిఫ్ట్ ప్రాజెక్టు అక్షితకు మూడో స్థానంలో నిలిచారు. ఉత్తమ ప్రతిభను కనపర్చిన వారికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా బహుమతులను స్వీకరించారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థినీలను ప్రిన్సిపల్ ఆశీర్వాదం, ఉపాధ్యాయులు భారతి, నర్సింహా, మధుసూదన్, శ్రీవాణిలు అభినందించారు.

## తెలంగాణ ప్రజల అకాంక్షను నేరవేర్చిన తల్లి సోనియా గాంధీ

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 09:*

60 ఏళ్ల తెలంగాణ ప్రజల అకాంక్షను నేరవేర్చిన తెలంగాణ తల్లి సోనియాగాంధీ అని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుం



దూరు వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హాలియాలో సోనియాగాంధీ 76వ జన్మదిన వేడుకలను హాలియా పట్టణ కాంగ్రెస్ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్‌ను కట్ చేసి సంబరాలను నిర్వహించారు. కార్యక్రమంలో అధికార ప్రతినిధి కాకునూరి నారాయణగౌడ్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, నెర్మటి వెంకట్‌రెడ్డి, పొదిల కృష్ణ, పాండునాయక్, జూపల్లి శ్రీనివాస్, బొంగరాల ఏసురాజు, మజహర్, వర్కాల శ్రీనివాస్‌రెడ్డి, తక్కెలపల్లి సైదులు, కూరాకుల శ్రీనివాస్‌యాదవ్, వర్కాల మల్లారెడ్డి, షేక్ గౌస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు సాజిద్, అనంద్, అజ్జు, తదితర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రిసెప్షన్ వేడుకలకు హాజరైన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జైవీర్‌రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 09:*

అనుముల మండలం పంగవానికుంట గ్రామినిక చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు తేరా బిక్షంరెడ్డి కుమారిని వివాహ్ రిసెప్షన్ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీరెడ్డి శుక్రవారం హాజరయ్యారు. ఈసందర్భంగా నూతన వధూవరులను అయన అశీర్వదించారు. అయన వెంట మండల పార్టీ అద్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, సభావత్ పాండునాయక్, అల్వాల సర్పంచ్ పెంకీసు పాపిరెడ్డి, తుమ్మలపల్లి రంగారెడ్డి తదితరులు ఉన్నారు.



## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియాగాంధికి పాలాభిషేకం

**భువనగిరి, డిసెంబర్ 09 (ప్రభాతవార్త :**



స్థానిక వెన్నెల కళాశాలలో శుక్రవారం యూత్ కాంగ్రెస్ సమావేశంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధి జన్మదినం సందర్భంగా పాల్గొని సోనియాగాంధికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో యువజన కాంగ్రెస్ నడుము కట్టి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే వరకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్, అసెంబ్లీ అధ్యక్షులు అవేజ్ చిస్తి, రాష్ట్ర నాయకులు పుట్ట గిరీష్, సురేష్, సుధాకర్, పారిజాత, నందరాజు, మనోజ్, వాసు, శ్రీధర్, మహేందర్, బురాన్, శ్రీశైలం, కొండల్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## దీక్షా స్థలిని పరిశీలించిన అతహార్

**భువనగిరి, డిసెంబర్ 09 (ప్రభాతవార్త :**

పట్టణంలోని అర్బన్‌కాలనీ ప్రజలు ఎన్నో సంవత్సరాల నుండి ఇబ్బంది



పడుతున్న రైల్వే గేట్ సమస్యను పరిష్కరించాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు మహ్మద్ అతహార్ పేర్కొన్నారు. శుక్రవారం రైల్వేగేట్ సమస్యలపై దీక్షా నిర్వహణ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ అర్బన్ కాలనీ దాదాపు 3 మున్సిపల్ వార్డులు ఉన్నాయని, 5 నుండి 6 వేల జనాబా నివసిస్తున్నారని, పట్టణంలోని రావాలంటే రైల్ గేట్ దాటి రావాలని, అందుకు గంటల తరబడి వేచిఉండే పరిస్థితి ఉందని, సమస్యపై వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో దీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సాయినివాస్, పట్టణ యూత్ అధ్యక్షులు ఆమేర్, యూత్ కార్యదర్శి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల దొంగల అరెస్టు

**అడ్డగూడూర్, డిసెంబర్ 09 (ప్రభాతవార్త :**



మండలం లోని కంచనపల్లి గ్రామానికి చెందిన ఎల్లంల వీరమల్లు తన రెండు బర్లను తన వ్యవసాయ బావి వద్ద కట్టేసి వెళ్లి ఉదయం వచ్చి చూసే సరికి బర్లు లేక పోవడంతో అడ్డగూడూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో భాగంగా చౌళ్ళ రామారం గ్రామ శివారులో ఎస్సై ఉదయ్‌కిరణ్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా మహీంద్ర జినో వాహనం ట్రాలీలో ఇద్దరు వ్యక్తులు వెళ్తుండగా వాహనాన్ని ఆపి విచారించగా అనుమానాస్పదంగా మాట్లాడడంతో పారిపోవడానికి ప్రయత్నించగా పోలీసులు పట్టుబడి చేసి వాహనాన్ని, వ్యక్తులను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి విచారణ చేయగా కంచనపల్లి గ్రామ శివారులో దొంగతనం వారే చేసినట్లు ఒప్పుకున్నారు. దొంగలు ఇక్కడా కాకుండా ఆత్మకూర్ మండలం పరిసర ప్రాంతాల్లో రాఘవపురం, పల్లెర్ల, లింగరాజిపల్లి, మోటకొండూర్‌లోని రామన్నపేట, సిద్దిపేట, రాజ్‌గోపాల్‌పేటల్లో పశువుల దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నట్లు ఎస్సై జి.ఉదయ్‌కిరణ్ తెలిపారు. వాహనాన్ని సీజ్ చేసి దొంగిలించిన పశువులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇద్దరు నేరస్తును శుక్రవారం రిమాండ్ చేసి కస్టడికీ తీసుకున్నట్లు తెలిపారు. నేరస్తులు బత్తుల రాము 42 సంవత్సరాలు, కులం వడ్డెర, వృత్తి కూలీ, వీరిది సూర్యపేట జిల్లా నడిగూడెం మండలం, వరంగల్ జిల్లాలో నివాసం ఉంటున్నాడు, రెండవ నిందితుడు పల్లెపూడి సాంబయ్య 31 సంవత్సరాలు, కులం వడ్డెర, వృత్తి డ్రైవర్, వరంగల్ జిల్లా నర్సంపేట నివాసి అని తెలిపారు. ఆరుబయటి పశువులు కట్టేసేవారు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై తెలిపారు.

## జనాబా లెక్కల ప్రకారం నివేదిక రూపొందించాలి

**భువనగిరి, డిసెంబర్ 09 (ప్రభాతవార్త :**



మండలంలోని నాగిరెడ్డిపల్లిలో స్త్రీ, శిశు సంక్షేమ కార్యక్రమంలో 2011 జనాబా లెక్కల ప్రకారం నివేదిక అధికారులకు ఇవ్వాలని కోరుతూ ఎస్సి, ఎస్టిలు రిజర్వేషన్‌లకు దూరమయ్యారని జిల్లా కలెక్టర్ పమేల సత్పతికి సర్పంచ్ జక్క కవిత రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 జనాబా లెక్కల ప్రకారం నివేదిక రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ చుక్క స్వామి, శ్రావణ్‌కుమార్, మదు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చూపిన సృజనాత్మకత అబ్బురపర్చింది

**భువనగిరి, డిసెంబర్ 09 (ప్రభాతవార్త :**



మూడు రోజుల పాటు జరిగిన సైన్స్‌ఫేర్ ప్రదర్శనలో విద్యార్థులు చూపిన సృజనాత్మకంగా చూస్తే గర్వంగా ఉందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం రాయగిరిలోని విద్యాజ్యోతి పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సైన్స్ ఫేర్, ఇన్‌స్పైర్ ప్రదర్శణా కార్యక్రమం మూడవ రోజు ముగింపు సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ ఫేర్‌లో చేసిన ప్రతిభాపాటవాలు, సృజనాత్మకత చూస్తే గర్వంగా ఉందని, ఉపాధ్యాయుల మార్గదర్శకం వల్లనే ఇది సాధ్యమైందన్నారు. పిల్లలు కొవ్వొత్తుల వంటి వారని, వాటిని వెలిగించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలో మరింత ఎక్కువమంది పాల్గొని వారి ఆలోచనలు పంచుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ దీపక్‌తివారి మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరి పెంపొందించాలని అందుకు ఇలాంటి వేదికలు బాగా ఉపయోగపడతాయన్నారు. అలాగే విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఫేర్ జూరి మెంబర్ ప్రొఫెసర్ కె.హరిప్రసాద్, సైన్స్ ఫేర్ కన్వీనర్, జిల్లా విద్యాధికారి కె.నారాయణరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి భరణికుమార్ తదితరులు పాల్గొన్నారు. సైన్స్ ఫేర్‌లో అత్యుత్తమ ప్రదర్శణ చేసిన విద్యార్థులకు మెమెంటో, ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థులు చేసిన సంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకర్షించాయి. నన్నయ్య, ఎలక్ట్రానిక మీడియా బాధ్యులు పాశం నవీన్, ఆనంద్, జగదీష్, మల్లేశ్, నర్సింహచారి, సతీష్, జిల్లా కమిటి సభ్యులు అంజనేయులు, బాలకృష్ణ, శ్రీశైలం, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లలకు వైద్య పరీక్షలు

**బీబీనగర్, డిసెంబర్ 09 (ప్రభాతవార్త :**



మండలంలోని కొండమడుగు అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పోషణ సభ కార్యక్రమంలో భాగంగా ఆర్‌బిఎస్‌కె ఆధ్వర్యంలో డాక్టర్ విజయ్, రేణుకలు సందర్శించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు ఏ.శోభారాణి, రహీమున్నీసా బేగం, పద్మ, అమల, బాలమణి, ఆశ తదితరులు ఉన్నారు.

## మెడల్స్ సాధించిన క్రీడాకారులకు సన్మానం

**భువనగిరి, డిసెంబర్ 09 (ప్రభాతవార్త :**



గత నెల 27న తెలంగాణ స్టేట్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ క్రీడల్లో మెడల్ సాధించిన జిల్లా క్రీడ కారులను శుక్రవారం అడిషనల్ కలెక్టర్ దీపక్‌తివారి కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. 45 విభాగంలో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ గోనూరి శ్రీనివాస్ రెండు బంగారు పథకాలు సాధించగా, 40 విభాగంలో ఆంబోజు అనిల్‌కుమార్ రెండు పథకాలు సాధించారు. అలాగే 40 విభాగంలో దొడ్ల విజయ మూడు బంగారు పథకాలు సాధించగా 50 విభాగంలో గాదె యశోధ రెండు బంగారు పథకాలు, ఒక వెండి పథకం సాధించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ దీపక్‌తివారి మాట్లాడుతూ గెలుపొందిన క్రీడాకారులు మరిన్ని క్రీడల్లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి యువజన క్రీడల అధికారి కె.ధనుంజయులు, ఖోఖో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి, ఆర్గనైజింగ్ కార్యదర్శి రమేష్‌రెడ్డి, డివైఎస్ఓ మురళి, జయ తదితరులు పాల్గొన్నారు.

## రిలే దీక్షలకు ముదిరాజుల సంఘీభావం

**బీబీనగర్, డిసెంబర్ 09 (ప్రభాతవార్త :**



కొండమడుగు లోని రసాయన పరిశ్రమలను తొలగించాలని డిమాండ్ చేస్తూ గత 36 రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు శుక్రవారం గ్రామ ముదిరాజ్, మత్స్యశాఖ పారిశ్రామిక సహకార సంఘం నాయకులు తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయన పరిశ్రమలు వదిలే వ్యర్థ జలాలతో చెరువుల్లో చేపలు మృత్యువాతపడుతున్నాయని పై అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. గ్రామ కాలుష్య నిర్మూలన సమితి నాయకులు చేస్తున్న దీక్షకు మద్దతు ప్రకటిస్తూ భవిష్యత్‌లో ఉద్యమానికి తమవంతు మద్దతు తెలుపుతూ ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులపెద్దలు పొన్న శ్రీనివాస్, పెంటబోయిన ఎట్టయ్య, పెంటబోయిన పెంటయ్య, ఆరుముళ్ల జహంగీర్, బొబ్బిలి అంజనేయులు, మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు పెంటబోయిన వెంకటేశ్, కార్యదర్శి కనకబోయిన శ్రీరాలు, భువనగిరి బాలయ్య, నాయకులు చెరువు బాస్కర్ గౌడ్, బండమీది బాల్‌నర్సింహ గౌడ్, ఊటికొండ రాజు, జగిని అంజనేయులు గుప్త, బాను ప్రకాష్, పంజాల శ్రీనివాస్ గౌడ్, ఎండి.అఫ్రోజ్ అలీ, సత్యనారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

## రైతుల వ్యవసాయ పోలాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

**మోటకొండూర్, డిసెంబర్ 09 (ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి పీసరి తిరుమల్‌రెడ్డి, మండల అధ్యక్షులు జోరుక ఎల్లేశ్ ఆధ్వర్యంలో 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్‌గౌడ్, ఆలేరు మాజి మార్కెట్ కమిటి ఛైర్మన్ పడాల శ్రీనివాస్‌లు పాల్గొని మాట్లాడుతూ సాయంత్రం ఐదు గంటల వరకు మాత్రమే వ్యవసాయానికి 3 ఫేస్ విద్యుత్ అందజేస్తున్నారు. 24 గంటల విద్యుత్‌ను అందించాలని రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పన్నాల చంద్రశేఖర్‌రెడ్డి, చిర్రె రవీందర్, స్వామి, వీరమల్లు, నరేష్, శ్రీధర్‌రెడ్డి, ఎగ్గిడి వెంకటయ్య, గాజుల బాల్‌రాజు, గాజుల ప్రవీణ్, భరత్‌కుమార్, తండ కృష్ణ, తిరుమల్‌రెడ్డి, నాయకులుపాల్గొన్నారు.

# కెసిఆర్ కుటుంబ, నియంత పాలన అంతం చేద్దాం

## ..... మాజి ఎంపి బూర నర్సయ్యగౌడ్



చిట్యాల,09,డిసెంబర్,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబ, నియంత పాలన అంతం చేసేందుకు బిజెపికి అండగా నిలవాలని బిజెపి రాష్ట్ర నాయకులు, భువనగిరి మాజి ఎంపి డాక్టర్ బూర నర్స య్యగౌడ్ పిలుపు నిచ్చారు. శుక్రవారం చిట్యాల పట్టణ కేంద్రంలో విలేకరలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలు బిజెపి పాలనను కోరుకుంటున్నారని, అందుకు నిదర్శనం ఇటీవల జరిగిన గుజరాత్ ఎన్నికల్లో బిజెపి అఖండ మెజార్టీతో విజయం సాధించడమే అన్నారు. హిమాచల్‌ప్రదేశంలో బిజెపి ఓడి నప్పటికీ పోలింగ్ శాతాన్ని పెంచుకున్నదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలు పూర్తిగా అవినీతి మయమైనవని , రాష్ట్రంలో నిర్మించిన ప్రాజెక్టులు గాని , సంక్షేమ పథకాలు గాని అవినీతితో కూడుకున్నాయని ఆయన ఆరో పించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాల్వల నిరామణంలో జరిగిన అవినీతిని ఎండగట్టడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో అవినీతి, అహంకారంతో కూడిన కుటుంబ పాలన కొనసాగుతోందని, త్వరలో ఆ పాలనకు చమరగీతంపాడే సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి, నకిరేకల్ అసెంబ్లీ కన్వీనర్ మైళ్ల నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, జిల్లా నాయకులు శేసూరి రవీందర్, నకిరేకంటి మొగులయ్య, మండల వెంకన్న, పట్టణ అధ్యక్షులు కూరెళ్ల శ్రీను, మాస శ్రీనివాస్, గాడిద సురేష్, అయితగోని అనితసాయి, మహాలింగం, కృష్ణ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# 2023లో సోనియాగాంధి రుణం తీర్చుకోవాలి



బొమ్మలరామారం, డిసెంబర్ 09 ప్రభాతవార్త : తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలు 2023లో సోనియాగాంధి రుణం తీర్చుకోవాలని కాంగ్రెస్ పొలిట్‌బ్యూరో సభ్యులు లేరు నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల అయిలయ్య అన్నారు. సోనియాగాంధి పుట్టినరోజు పురస్కరించుకుని బొమ్మలరామారం మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. అనంతరం మండలంలోని యావపూర్ తండాలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ అని, తెలంగాణ రావడానికి సోనియాగాంధె కారణమని ఆమె రుణం తీర్చుకోవడానికి ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికునిగా పనిచేయాలని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ఇప్పుడున్న ఎమ్మెల్యే ఏ. అభివృద్ధి చేయలేదని, వాళ్ల అభివృద్దే చేసుకున్నారు. ప్రతీ కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటానని, పార్టీ కోసం, పార్టీ బలోపేతం కోసం, కార్యకర్తను కాపాడుకోవడం కోసం ఎంతదూరమైన వస్తానని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి మరీ హీనంగా మారిందని, దానికి నిదర్శణం చీకటిమామిడి నుండి మర్యాల వరకు ఉన్న రోడ్డు తెలంగాణ వచ్చినా ఇప్పటివరకు రోడ్డు పడలేదని ఆయన అన్నారు. ఇదే మండలం నుండి గెలిచిన జెడ్పిటిసి, జెడ్పిచైర్మన్ అయ్యిండి కూడా చీకటిమామిడి నుండి వడపర్తి వరకు రోడ్డు వేసుకోలేదని ఆయన ఎద్దేవా చేశారు. కెసిఆర్ పట్ల ప్రజలకు తీవ్ర వ్యతిరేక ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అందరికీ మంచిరోజులు వస్తాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఆకర్శితులై లక్ష్మితండా నుండి కాంగ్రెస్ పార్టీలో పలు పార్టీల నాయకులు చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సింగిర్తి మల్లేశం, స్థానిక సర్పంచ్ రాంపల్లి మమేష్ గౌడ్, స్థానిక ఎంపిటిసి మైలారం ఈదమ్మ యాదయ్య, ఎస్సిఎల్ జిల్లా అధ్యక్షులు బానోతు రాజు నాయక్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాజేష్ పైలెట్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నందకుమార్ గౌడ్, బిచ్చా నాయక్, వెంకటేశ్ గౌడ్, మహేష్ గౌడ్, పిట్టల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధి జన్మదిన వేడుకలు

మోత్కూర్, డిసెంబర్ 09 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చింది, ఇచి ్చంది సోనియాగాంధి జన్మదిన వేడుకలను మోత్కూర్ మున్సిపాలిటి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ ఆద్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు శుక్రవారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ జి. లక్ష్మినర్సి ంహరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తెచ్చింది, ఇచ్చింది సోనియా గాందేనని తెలంగాణ ప్రజలు సోనియాగాంధిని ఇప్పటికీ మర్చిపోలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండెగోని రాంచంద్రుగౌడ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కారుపోతుల వెంకన్న, పురుగుల నర్సి ంహ, తండు సత్తయ్య, అంజయ్య, అన్నెపు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిరెడ్డి ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

గుండాల, డిసెంబర్ 09 ప్రభాతవార్త : నేటి సమాజంలో ఆదర్శప్రాయంగా నిలిచిన స్వర్గీయ మాజి ఎమ్మెల్యే గుర్రం యాదగిరిరెడ్డి ఆశయాలను ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అఖిలపక్షాల నేతలు పేర్కొన్నారు. మూడు పర్యాయాలు ఎమ్మెలే ్యగా కొనసాగి కనీసం ఉండడానికి ఇంటిని సైతం నిర్మించుకోకుండా నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై నేటితరం రాజకీయాలకు ఆదర్శప్రాయంగా నలిచారని, ఆయన ఆశయాలను ముందు తీసుకువెళ్లాలన్నారు. ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి యాదగిరిరెడ్డి విగ్రహ ఏర్పాటుకు చొరవ చూపడంలో శుక్రవారం గుండాల మండలం సుద్దాల గ్రామంలో విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ లింగాల బిక్షం, సర్పంచ్ గూడ ఉపెంద్ర రవి, ఉపసర్పంచ్ రవికుమార్, జెడ్పి మాజి వైస్ చైర్మన్ గడ్డమీది పాండరి, మాజి జెడ్పిటిసి కోలుకొండ యాదగిరి, అఖిల పక్షాల నాయకులు ఈరసరపు యాదగిరిగౌడ్, కుసుమాని హరిశ్చంద్ర, పడకంటి సత్యనారాయణ, అనంతుల రాంచంద్రయ్య, అయిలమ్మ, శ్రీను, దంతూరి మల్లయ్య, గూడ మదుసూదన్, రాపోలు అశోక్, మదు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

మోత్కూర్, డిసెంబర్ 09 ప్రభాతవార్త :



మోత్కూర్ మున్సిపాలిటి కేంద్రంలో సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 40 వేల చెక్కును మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రమ్మ మేగారెడ్డి కోళ్ల దినేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, 1వ వార్డు కౌన్సిలర్ పురుగుల వెంకన్న, పురుగుల మల్లయ్య, జంగ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రార్ రమష్‌ను పరామర్శించిన వైస్ ఛాన్స్‌లర్

చిట్యాల,09,డిసెంబర్,ప్రభాతవార్త: పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. రమేష్ కట్టగూరు మండలం ఇనుపాముల వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడి నార్కెట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన యూని వర్సిటీ వైస్‌ఛాన్సలర్ తంగెడ కిషన్‌రావు శుక్రవారం రాత్రి పరామర్శించారు. ప్రమాద కారణాలు, ప్రసుత్త ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యచికిత్స అందించాలని వైద్యులను కోరారు. పరామర్శించి నవారిలో ప్రొఫెసర్లు మునిరత్నంనాయుడు, జి. వెంకట రామయ్య, జూలూరి సోమయ్య, డాక్టర్ నమశివాయ, కె. చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ 76వ జన్మదిన వేడుకలు

నల్గొండ ప్రభాతవార్త:



జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ 76వ పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రం నందు ఆరోగ్య శాఖ సిబ్బందికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు గౌని రాజా రమేష్ హాజరై ఆరోగ్యశాఖ సిబ్బందిని ఉద్దేశించి కరోనా వంటి కష్టకాలంలో ప్రాణాలకు తెగించి కుటుంబాలకు దూరంగా ఉంటూ ఎంతోమంది ప్రాణాలను కాపాడిన ఆరోగ్య సిబ్బంది సేవ ఎనలేని వారి త్యాగం మరువలేనిదని అన్నారు. యావత్ తెలంగాణ ప్రజల ఆకాంక్షను, ఎందరో అమరుల ఆత్మబలిదానాన్ని గుర్తించి తెలంగాణ ఇచ్చినటువంటి సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా ఆరోగ్య శాఖ సిబ్బందికి సన్మానం చేసుకునే అవకాశం దక్కడం అదృష్టంగా భావిస్తున్నారని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పడినటువంటి ఆరోగ్య శాఖ ఖాళీలను ప్రస్తుతం పనిచేస్తున్న కాంట్రాక్ట్ సిబ్బందితో భర్తీ చేయకుండా ఆనాడు అధికారంలోకి రావడం కోసం ప్రతి ఒక్కరిని పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చి నేడు మాట తప్పడం కేసీఆర్ అబద్ధపు హామీలకు నిదర్శనమని, రాబోయే కాలంలో ఆరోగ్య శాఖ సిబ్బంది తరపున వారికి మద్దతుగా ఉద్యమాలు నిర్వహించి వారిని పర్మినెంట్ చేసే విధంగా పోరాడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట డిసిసి జనరల్ సెక్రటరీ ఓబీసీ డిపార్ట్మెంట్ పాతనబోయిన సంతోష్‌కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు రావుల శ్రీనివాస్‌యాదవ్, రాజుల శ్రీనివాస్, బత్తుల తిరుపతయ్య, రాజశేఖర్, బాణాల సంతోష్‌రెడ్డి, చెరుకు అశోక్, బడేటి శరత్, రేవెల్లి సాయికిరణ్, పగిళ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# జల్సాల కోసమే దొంగతనాలు..తాళం వేసిన ఇండ్లే టార్గెట్

## -ముగ్గురు దొంగల అరెస్ట్: 25లక్షల సొత్తు స్వాధీనం
## -వివరాలు వెల్లడించిన డిఎస్‌పి వెంకటేశ్వర్‌రావు

**మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

సులభంగా డబ్బు సంపాదించాలనే అశతో ముగ్గురు దొంగలు ఒక ముఠాగా ఏర్పడి దోచుకున్న సొత్తుతో జల్సాలు చేయడమే వృత్తిగా పెట్టుకున్న దొంగల ముఠాను శుక్రవారం అరెస్టు చేసినట్లు మిర్యాలగూడ డిఎస్‌పి వై.వెంకటేశ్వర్‌రావు తెలిపారు. పట్టణంలోని ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ అంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా చీరాల మండలం నవాపేటకు చెందిన సయ్యద్ అల్తాఫ్‌ఉరఫ్ అప్తాజ్, మిర్యాలగూడ మండలం వాటర్‌ట్యాంక్‌తండాకు చెందిన రమావత్ సురేష్, సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం లాల్‌సింగ్‌తండాకు చెందిన అంగోతు నాగరాజులు శుక్రవారం ఉదయం పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా యాక్టివా వాహనంపై రాజీవ్‌చౌక్ వద్ద అనుమానస్పదంగా వ్యవహరిస్తూ పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా పోలీసులు వారిని పట్టుకొని



విచారించగా దొంగతనాల వివరాలు వెలుగులోకి వచ్చాయన్నారు. సయ్యద్ అల్తాఫ్ ఈ ఏడాది జూన్‌లో పిడియాక్ట్‌పై అరెస్ట అయి నిమాజాబాద్ జిల్లా జైలు నుండి విడుదలైయినట్లు తెలిపారు. జైలులో పరిచయమైన అంగోతు నాగరాజును అతని స్వగ్రామంలో కలిసి నాగరాజు స్నేహితుడు సురేష్‌తో కలిసి తాళాలు వేసిన ఇండ్లనే లక్ష్యంగా చేసుకొని తమ వద్ద ఉన్న ఇనుపరాడ్లతో తాళాలు పగులగొట్టి బంగారం, వెండి తదితర సొమ్ములను అపహరించి వాటిని విక్రయించి వచ్చిన డబ్బులతో జల్సాలు చేసే వారన్నారు. వారిపై ఈ ఏడాది జూన్ నెల నుండి ఇప్పటి వరకు నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ ఒన్‌టౌన్-2, టూటౌన్-2,



మిర్యాలగూడ రూరల్-1, సూర్యాపేట జిల్లాలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్-1, రూరల్-1, చివ్వెంల-1, మునగాల-పోలీస్‌స్టేషన్-1, హుజూర్‌నగర్ పోలీస్‌స్టేషన్-1 పరిధిల్లో పది కేసులు నమోదైనట్లు తెలిపారు. నిందితుల నుండి సుమారు రూ.25లక్షల 35వేల విలువ గల 300 గ్రాముల బంగారం, 7కిలోల వెండి, రెండు కారులు, ఒక ల్యాబ్‌టాప్, హోండా యాక్టివా, తూకం మిషన్‌తో పాటు 3 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసును చేదించిన సిఐ పి.రాఘవేందర్, ఎస్‌ఐలు బొలిశెట్టి సుధీర్‌కుమార్, కృష్ణయ్య, దోరేపల్లి నరిసింహులు, హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు నాగరాజు, ఎన్.శ్రీనివాస్, ఎస్.వెంకటేశ్వర్లు, ఎం.రామకృష్ణ, కె.రవి, ఎం.సోమాలను అభినందించినట్లు తెలిపారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

యుపిఎ చైర్‌పర్సన్, కాంగ్రెస్‌మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో డిసిసి ప్రధానకార్యదర్శి చిలుకూరి బాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, పొదిల శ్రీనివాస్‌ల అధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిధిగా పాల్గొన్న మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్అర్) మాట్లాడుతూ తెలంగాణ ప్రజల అకాంక్షను నెరవేర్చి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అవిర్భావానికి కృషి చేసిన సోనియాగాంధీ తెలంగాణ ప్రజలకు అరాద్యదైవమన్నారు. అమె కోరిక నెరవేరాలంటే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, గంధం రామకృష్ణ, క్రికెటర్ జాని, లావూరి రవినాయక్, రుణాల్‌రెడ్డి, నాయకులు చల్లా వెంకన్నయాదవ్, మోయిజ్, ఉబ్బపల్లి కాశయ్య, అబ్దుల్లా ఫరేజ్‌ఖాన్, కోడిరెక్క ఇంద్రకుమార్, ఇమ్రాన్, వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చర్మవ్యాధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి



**మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

శాతాకాలంలో చర్మవ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చర్మవాధుల ప్రత్యేక వైద్య నిపుణులు తేజస్వి అన్నారు. శుక్రవారం పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో గాంధీచర్మవ్యాధుల హాస్పిటల్‌ను స్థానిక కౌన్సిలర్ రవితో కలిసి మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్ చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో అధునిక పరికరాలతో అత్యాధునిక వైద్యం అందించేందుకు చర్మ ప్రత్యేక వైద్య నిపుణులు అసుపత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. చర్మవ్యాధులతో పాటు చర్మ సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక వైద్య నిపుణులు చికిత్స అందించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి వై.వెంకటేశ్వర్‌రావు, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నరిస్రెడ్డి, పాశం నరిసింహ్మారెడ్డి, అసుపత్రి ఎండి చిలువేరు మారుతి, ఐఎంఎ అసోసియేషన్, మెడికల్ అసోసియేషన్, గ్రామీణ వైద్యుల అసోసియేషన్, మని, రఘు, సాయిశ్రీనివాస్, శివ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ని అధికారంలోకి తీసుకొద్దాం...సోనియమ్మ రుణం తీర్చుకుందాం..



**త్రిపురారం, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

తెలంగాణ ప్రజల అకాంక్షను గమనించి ప్రతిపక్షాలు సహకరించనప్పటికి 2014లో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నాయకత్వం వహించే యుపిఎ చైర్‌పర్సన్ సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవిర్భావానికి కృషి చేశారని..అమె రుణం తీర్చుకునేందుకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి కార్యకర్త కంకణబద్దులై పనిచేయాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. సోనియాగాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా శుక్రవారం మండల పార్టీ అధ్యక్షుడు ముడిమాల బుచ్చిరెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అయన కేక్‌కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనుముల పాండమ్మ, జడ్‌పిటిసి ధనావత్ భారతి, వైస్‌ఎంపిపి మట్టయ్య, ఎంపిటిసి గట్టు యాదగిరి, నాయకులు భాస్కర్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, పద్మ, పిబి శ్రీనివాస్, చిలుముల శ్రీనివాస్, బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలి

**త్రిపురారం, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

పిఎంకిసాన్‌లో లబ్దిపొందే రైతులు తప్పని సరిగా ఈకెవైసి చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారిణి గుర్రం సరిత కోరారు. శుక్రవారం స్థానికంగా మాట్లాడుతూ 1 ఫిబ్రవరి 2019 కంటే ముందు పట్టాదారుపాస్ పుస్తకాలు పొందిన రైతులు తమ సమీపంలోని సిఎస్‌సి, మీసేవా కేంద్రాల్లో అదార్ లింక్ చేసిన ఫోన్ నెంబర్‌తో తమ వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు. మండలంలోని 4 వ్యవసాయ క్లస్టర్‌లోని రైతులు ఇప్పటి వరకు సుమారు 65శాతం మంది మాత్రమే ఈకెవైసి చేయించుకున్నారని, మిగిలిన వారు 13వ విడత లబ్దిపొందేందుకు తప్పని సరిగా ఈకెవైసి చేయించుకోవాలన్నారు. అమె వెంట ఎఇఓలు నాగరాజు, క్రాంతి, స్వాతిలున్నారు.



## ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**నడిగూడెం, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

బోదకాలు వ్యాధిపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు త్రిపురవరం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న తెలిపారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. బోద వ్యాధిగ్రస్తులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యాధిగ్రస్తులు కాళ్లను ఎలా శుభ్రం చేసుకోవాలో వివరించారు. బకెట్లు, మగ్గులు, టవల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేఫష్‌యాదవ్, ఉపసర్పంచ్ నసీమా, అంజయ్య, విజయ్‌కుమార్, మల్లారెడ్డి, రాధ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**మునగాల, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీ అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాసర్ల కోటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి మండవ చంద్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవినేని రవి, శ్రీనివాస్‌రెడ్డి, కాలె సామేల్, మట్టయ్య, రషీద్, పుల్లూరి ఉపేందర్, హరిబాబు, సతీష్, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మన బడి పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**పాలకవీడు, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

మన ఊరు - మన బడి పథకంలో నిధులు మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. శుక్రవారం మండలంలోని జాన్‌పహాడ్ ఉన్నత, ప్రాధమిక పాఠశాలలు, పాలకవీడు, కల్మెట్‌తండా, కొత్త తండా, మహంకాళిగూడెం, బొత్తలపాలెం పాఠశాలల్లో మన ఊరు మన బడి పథకంలో భాగంగా ఆయా పాఠశాలల్లో జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జాన్‌పహాడ్, బొత్తలపాలెం ఉన్నత పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీరాంరెడ్డి, బాలునాయక్, శ్రీనయ్య, అనంతరెడ్డి పాల్గొన్నారు.

## రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**త్రిపురారం, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పంట ఇంటికి చేరని రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కంపసాగర్ కృషివిజ్ఞానకేంద్రం సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్‌రావు అన్నారు. శుక్రవారం స్థానికంగా అయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రాబోయే ఐదు రోజుల్లో ఒక మోస్తారు నుండి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు పంటనష్టం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# సిఎం కెసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష

**మునగాల, డిసెంబర్ 9 ప్రభాతవార్త**



సిఎం కెసిఆర్ నాయకత్వమే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు చిల్లంచర్ల రఘునాథం స్మారకార్థం వారి కుమారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా మునగాల పరగణాలో పేరుగాంచిన నాయకులు రఘునాథం అని, ఆనాడు పేద ప్రజలకు భూములు పంచడంలో ముందంజలో నిలిచిన ఘనత ఆయనకేఊ దక్కుతుందన్నారు. నేడు ఆయన కుమారులు ప్రజాసేవకు అంకితం కావడం అభినందనీయమన్నారు.కోదాడ నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో గత ఎనిమిదేళ్లుగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. సమైక్యవాదుల పాలనలో దగా పడిన తెలంగాణ నేడు స్వంత పాలనలో అన్ని రంగాల్లో దేశంలోనే ముందంజలో ఉందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను పరిష్కరించుకుని అన్ని రాష్ట్రాలు తెలంగాణ అభివృద్ధిని పొగిడేలా కెసిఆర్ పరిపాలన ఉందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలంతా సమిష్టిగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, నాయకులు సుంకర అజయ్‌కుమార్, నల్లపాటి శ్రీనివాసరావు, ఎంపిపి పిలు చింతా కవితారెడ్డి, యలకా బిందు నరేందర్‌రెడ్డి, కందిబండ సత్యనారాయణ, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, యుగంధర్‌రెడ్డి, కోల ఉపేందర్, సోమపంగు సైదులు, నాగిరెడ్డి, ఉడుం కృష్ణ, ఎలకా కవిత, సీతారాములు, రాంరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి



**దేవరకొండ, డిసెంబర్ 09, ప్రభాతవార్త:**

తెలంగాణ మాదిగ హక్కుల దండోరా నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ ఎర్ర ఆంజనేయులుఎస్సీ వర్గీకరణ, రాజ్యాంగ పరిరక్షణ మాదిగలకు ప్రత్యేక కార్పొరేషన్ సాధనకై నేడు హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తున్న మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర సదస్సుకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ ఎర్ర ఆంజనేయులు పిలుపునిచ్చారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మాదిగలకు హైదరాబాదులో మాదిగ భవనం నిర్మించాలన్నారు. కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ అంశంలో వచ్చే పార్లమెంటు సమావేశాలలోనే వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళిత బంధు పథకం సంపూర్ణంగా అమలు చేసి నిరుపేదలైన దళితులకు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మాదిగలకు, మాదిగ ఉపకులాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. మాదిగల సమస్యలు పోరాటంతోనే పరిష్కారానికి నోచుకుంటాయని, సమస్యల పరిష్కారం కోసం సాధ్యమవుతుందని, ప్రతి మాదిగ బిడ్డ కదలి రావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం మాదిగల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. మాదిగ హక్కుల సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని కోరుతూ హైదరాబాదులో డిసెంబర్ 10 శనివారం జరుగుతున్న రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు. వస్కుల నాగరాజు, అంకురి దానయ్య, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు లక్ష్యం వైపు అడుగులు వేయాలి: పట్టణ సీఐ రాజశేఖర్

**సూర్యాపేట, డిసెంబర్ 09, ప్రభాతవార్త:**

విద్యార్థులు లక్ష్యం వైపు అడుగులు వేయాలని పట్టణ సీఐ రాజశేఖర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పట్టణ ఎస్సై శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని, అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే ఏకాగ్రత అవసరమని తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం మధ్యాహ్న భోజన పథకాన్ని 10 రూపాయలకే అందిస్తున్న పూర్వ విద్యార్థుల సంఘాన్ని అభినందించారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి కళాశాలకు పేరు, ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి. వెంకటేశులు ,పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి వడ్డానం శ్రీనివాస్ ,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కవిత అధ్యాపకులు ఎన్ సి సి కేడేట్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ప్రదాత శ్రీమతి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

### డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్

**సూర్యాపేట, డిసెంబర్ 09, ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ అంజద్ అలి ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు కేక్ కటింగ్, మిఠాయిల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధనలో భాగంగా అమరుల త్యాగాలను చూడలేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీకి తెలంగాణ ప్రజానీకం ఋణపడి ఉండాలని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకోసం తెలంగాణ ప్రాంతంలో జరుగుతున్న అమరుల త్యాగాలను చూడలేక చిన్న రాష్ట్రాల సాధన అయితే అభివృద్ధి చెందుతుందన్న ఆలోచనతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి అని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటు చేస్తే నష్టపోతామని తెలిసినా అమరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ ప్రజల ఊపిరిగా నిలిచిన సోనియాగాంధీ తెలంగాణ ప్రాంతానికి మరిన్ని సేవలందించేందుకు ఆ భగవంతుడు ఎల్లవేళల ఆరోగ్యంగా ఉండేవిధంగా ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర్ రావు,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్, జిల్లా ఎఔగిజఅ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండపల్లి సాగర్ రెడ్డి,డీసీసీ ఉపాధ్యక్షుడు కుంట్ల వెంకట నాగిరెడ్డి,జిల్లా కార్యదర్శులు రుద్రంగి రవి,నాగుల వాసు, పిడమర్తి మల్లయ్య,అక్కేనపల్లి జానయ్య,జిల్లా అధికార ప్రతినిధి కుందామల్ల శేఖర్, పట్టణ అధ్యక్షుడు వల్దాసు శ్రీను రెబల్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, జిల్లా సేవాదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం,జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ యలగందుల సాయినేత, జిల్లా నాయకులు రేతినేని శ్రీనివాసరావు, గడ్డం వెంకన్న,నాగు నాయక్, అన్నమయ్య రాము, చెరుకు రాము,సైదులు,కోడి శివ,కుమార్ యాదవ్,అశోక్ యాదవ్, సత్యనారాయణ రెడ్డి,పేర్ల గిరి యాదవ్,గుణగంటి సైదులు,ఎల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గొంగిడి ఫౌండేషన్ సాయం



**రాజపేట, డిసెంబర్ 09, ప్రభాతవార్త:**

రాజపేటకు చెందిన లవణం నాగరాజు మంణించగా కుటుంబానికి శుక్రవారం గొంగిడి ఫౌండేషన్ ద్వారా 50 కేజీల బియ్యం ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆడెపు ఈశ్వరమ్మ ,శ్రీశైలం, సందుల భాస్కర్ గౌడ్, తిరుమలేష్, బెడద వీరేశం, కాకర్ల ఉపేందర్ ,చింతల దాసు, గొల్లపల్లి సాయికుమార్, దోమల పాండు, ఫౌండేషన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## పామాయిల్ తోటల సాగుపై అవగాహన



**నడిగూడెం, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

మండలంలోని కరివిరాల గ్రామంలో ఉద్యానవనశాఖ అధికారులు పామాయిల్ తోటలపై శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. డివిజనల్ హార్టికల్చర్ ఆఫీసర్ కవిత ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలిచ్చారు. పామాయిల్ తోటల సాగులో తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. రైతులు ఒక మొక్కకు రూ. 20 చెల్లించాలని, ఎరువుల యాజమన్యానికి రూ. 2100, అంతర్ పంటల సేద్యానికి రూ. 2100 చెల్లించనున్నట్లు తెలిపారు. డ్రిప్ సౌకర్యంలో భాగంగా ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం రాయితీ, బిసిలకు 90 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పామాయిల్ తోటల సాగుతో రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు.

## మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

### టిఆర్ఎస్‌లో భారీగా చేరికలు

**మునగాల, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

మునగాల మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డితో పాటు పలువురు సర్పంచ్‌లు, నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ య్యాదవ్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు నాయకులు స్వచ్ఛందంగా టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ మంచి పట్టు ఉన్న మునగాల మండలంలో సైతం పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి టిఆర్ఎస్ చేరడంతో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం, శ్రేణులు షాక్‌కు గురయ్యాయి. ముందుగా తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, చిల్లంచర్ల రఘునాథం జ్ఞాపకార్థం వారి కుమారులు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి డిప్యూటీ డిఎంహెచ్వో హర్షవర్ధన్



**సూర్యాపేట, డిసెంబర్ 09, ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతలు కావాలని డిప్యూటీ డిఎంహెచ్వో హర్షవర్ధన్ అన్నారు. శుక్రవారం హెచ్డిఎఫ్సి బ్యాంకులో బ్యాంకు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతు నిత్యం వేలాదిమంది రోడ్డు ప్రమాదాల్లో గాయాలు అవుతు రక్తం అందక మరణిస్తున్నారని అటువంటి వారికి ఈ రక్తదాన శిబిరం ఎంతో గానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒక్కసారైనా రక్తదానం ఇవ్వచ్చని తెలిపారు. సమాజసేవ కార్యక్రమంలో హెచ్డిఎఫ్సి బ్యాంక్ సేవలు మరువలేనివి అన్నారు. 2007 నుండి 2019 వరకు దేశవ్యాప్తంగా హెచ్డిఎఫ్సి బ్యాంక్ ద్వారా నాలుగు లక్షల 23 వేల ఐదువందల అరవై యూనిట్స్ రక్తం సేకరించి అందజేయటం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ సునీల్ కుమార్ ,బ్రాంచ్ మేనేజర్ వేమిశెట్టి ప్రవీణ్, ఆపరేషన్ మేనేజర్ హరీష్ డిప్యూటీ మేనేజర్ తేజ, నాగార్జున రెడ్డి,లోన్ మేళా సేల్స్ మేనేజర్ లింగయ్య, అగ్రికల్చర్ ఆర్ఎం సతీష్, లింగారావు, మధు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియమ్మదే

దామరచర్ల డిసెంబర్ 09 ప్రభాతవార్త



మలిదశ ఉద్యమంలో విద్యార్థుల ఆత్మబలిదానాలను చూసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన ఘనత సోనియా గాంధీదేనని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం దామరచర్ల మండల కేంద్రంలో సోనియాగాంధీ 72వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ పార్టీకి నష్టం వాటిల్లుతున్నప్పటికీ లెక్క చేయకుండా ప్రత్యేక రాష్ట్రం ఇవ్వడంలో సోనియమ్మ పాత్ర ప్రశంస నీయమని అన్నారు. ఆమె చిత్రపటానికి పాలాభిషేకం జరిపి మిఠాయిలు, పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గోపాల్, విజయ్, దాసు, శివచరణ్, బత్తుల శ్రీనివాస్, సుభానీ, జాకీర్, వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం



మట్టంపల్లి డిసెంబర్ 09 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మీ చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూర్లు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణ చార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌ల రద్దుకు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలి



మర్రిగూడ, డిసెంబర్ 9 ప్రభాతవార్త

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌ల రద్దుకై ఐక్య పోరాటాలకు కార్మికులంతా సిద్ధం కావాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఏర్పుల యాదయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక కోడ్‌లతో కార్మికులకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. కేంద్రంలో మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికులకు తీరని అన్యాయం చేశారన్నారు. గ్రామపంచాయితీ వర్కర్స్‌కు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డులో కార్మికులు జమ చేసిన మొత్తం నుండి కార్మికుల కోసం ఖర్చు చేయాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు, వివోఎలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ, స్కీం వర్కర్లపై పనిభారం తగ్గించాలన్నారు. ఈ నెల 11, 12 తేదీలలో చిట్యాలలో జరిగే సిఐటియు జిల్లా 12వ మహాసభలను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వట్టిపల్లి హనుమంతు, ఊరుపక్క లింగయ్య, యాదయ్య, లింగయ్య, మంజుల, అమ్రాబాద్, సునీత, ముత్తమ్మ, పల్లె నర్సింహ, సైదమ్మ, ఎడ్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుంది

## రేవంత్ రెడ్డి, ఉత్తమ్ పద్మావతి

మోతె, డిసెంబర్ 09, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఉత్తమ్ పద్మావతి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హుస్సేనాబాద్ గ్రామానికి చెందిన చక్రాల వెంకన్న విద్యుత్ షాక్ తో మృతి చెందగా అతని కుటుంబానికి హైదరాబాదులోని బోయినపల్లి గార్డెన్స్ లో రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. వెంకన్న కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్నారని, ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా అతని కుటుంబానికి రెండు లక్షల రూపాయలు ఇచ్చి పార్టీ ఆదుకున్నదని ఆయన గుర్తు చేశారు. కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోవాలని ఆయన తెలిపారు. రేవంత్ రెడ్డి తో పాటు కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి భార్య విజయలక్ష్మి కి రెండు లక్షలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మరబోయిన లింగయ్య, వల్లాల సైదులు తదితరులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలకు ఆర్థిక సహాయం

హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 09 ప్రభాతవార్త

మండలంలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన బండేటి రమేష్, భార్య అనిత దంపతులు. వీరికి ఇద్దరు ఆడ పిల్లలు. మూడు సంవత్సరాల క్రితం అనారోగ్య కారణాలతో తండ్రి మరణాన్ని మరువక ముందే తల్లి మరణించారు. తల్లిదండ్రులు కోల్పోయి అనాథలైన పిల్లలకు సర్పంచ్ రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ పెద్ద కుమారుడు షేక్ లాల్‌మదార్ (సిప నర్రాపూర్), స్నేహితుడు సాయి అభిషేక్‌కు విషయం తెలపగా అతను వెంటనే రూ.25 వేల ఆర్థిక సహాయం పంపారు. పిల్లలను చూసుకుంటున్న వారి మేనమామ సమక్షంలో సర్పంచ్ షేక్ సలీమా రంజాన్ చేతుల మీదుగా పిల్లలకు అందించారు. ఆ పిల్లలను మీరు మంచిగా చదువుకొని భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో షేక్ అలీమ్‌పాషా, గండు సైదులు, ఆవుల వెంకటయ్య, గండు చిన సైదులు, వేముల సైదులు, ఏనుగుల సత్యనారాయణ, నందిగామ వేణు, గద్దం నర్సింహారావు, బండ్ల రాములు, ఏనుగుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రాన్ని చక్కదిద్దలేనోడు దేశాన్ని ఉద్ధరిస్తడా

నల్లగొండ టౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త

రాష్ట్రాన్ని చక్కదిద్దలేని ముఖ్యమంత్రి కెసిఆర్ దేశాన్ని ఏమి ఉద్ధరిస్తారని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. శుక్రవారం ప్రజా గోస - బిజెపి భరోసా యాత్ర బైక్ ర్యాలీలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం 2018 ఎన్నికల సందర్భంగా అనేక హామీలు ఇచ్చి ఆ హామీలను నెరవేర్చకుండా ప్రతిపక్ష పార్టీల మీద దాడులు చేస్తూ సమస్యల పరిష్కారాన్ని పక్కదోవ పట్టిస్తున్నాయన్నారు. కెసిఆర్ ఎన్ని అబద్దాలు చెప్పినా నమ్మే పరిస్థితి లేదన్నారు. సురక్షితంగా, సుభిక్షంగా పాలించే సత్తా భారతీయ జనతా పార్టీకి మాత్రమే ఉందన్నారు. తెలంగాణలో ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రత్యామ్నాయ పార్టీగా బిజెపికి మాత్రమే సాధ్యమన్నారు. మునుగోడులో వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా, వేలాది హామీలు ఇచ్చినా చావు తప్పి కన్ను లొట్టబోయినట్లుగా గెలిచామని పించుకున్నారని విమర్శించారు. మునుగోడులో మాత్రం ధర్మమే గెలిచిందని, రాజగోపాల్‌రెడ్డి మాత్రమే గెలిచారన్నారు. నల్లగొండ జిల్లాలో గ్రామ గ్రామానికి ప్రజా భరోసా యాత్ర ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసినప్పుడే కెసిఆర్‌కు తెలంగాణకు బంధం తెగిపోయిందన్నారు. టిఆర్ఎస్, సజ్జల రామకృష్ణారెడ్డిలు కుమ్మక్కై మళ్లీ తెలంగాణ సెంటిమెంట్‌ను లేవనెత్తుతున్నారన్నారు. దీనిని ప్రజలెవరూ నమ్మరని, తిప్పికొడతారన్నారు. ముందుగా పానగల్ పచ్చల సోమేశ్వర ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ప్రజా భరోసా యాత్రకు విచ్చేసిన ఈటెల రాజేందర్‌కు బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, పాతేపాక సాంబయ్య, నిమ్మల రాజశేఖర్ రెడ్డి, దాయం భూపాల్‌రెడ్డి, యాదగిరిచారి, పోతేపాక లింగస్వామి, బాబా, ఐతరాజు సిద్ధు, మొరిశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

మర్రిగూడ, డిసెంబర్ 9 ప్రభాతవార్త

తెలంగాణ ప్రజల ఆరు దశాబ్దాల కలను సాకారం చేసిన ధీరవనిత, తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని టిపిసిసి సభ్యులు చల్లమల్ల కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన అమరవీరుల త్యాగాలను గుర్తించి తెలంగాణ ప్రజల జీవితంలో వెలుగులు నింపడానికి నాడు సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముద్దం నర్సింహ, ఎం. కృష్ణయ్య, శ్రీను, ఆంజనేయులు, సుందర్, విష్ణురెడ్డి, అశోక్‌రెడ్డి, జంగయ్య, శ్రీకాంత్, కొట్టం శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

